
# 3. వినాయకచవితి

Name - 

4వ తరగతి
విషయం:-తెలుగు



మన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కూడా గణపతి ఉత్సవాలను భారీ ఎత్తున, వేడుకగా జరుపుతారు. ఖైరతాబాదులో ఏర్పాటు చేసే విగ్రహం భారీగా ఉంటుంది. తొమ్మిది రోజులు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తారు. వేలాది మంది పాల్గొంటారు.

హైదరాబాదు నగరం విభిన్న మతాలకు, సంస్కృతులకు ముఖ్యమైన కూడలి. హిందువులు జరుపుకొనే వినాయకచవితి సంబరాల్లో ముస్లిం సోదరులు కూడా పాలుపంచుకొంటారు. నిమజ్జనోత్సవంలో మంచినీరు అందించడం చలువ పందిళ్ళ నిర్వహణలో ముస్లిం సోదరుల సహాయ సహకారాలు మరువరానివి. అదే విధంగా రంజాన్ మాసంలో ముస్లింలు జరుపుకొనే ఉత్సవాల్లో కూడా హిందువులు పాల్గొంటారు. ఇలా మనం జరుపుకొనే పండుగలు జాతీయసమైక్యతకు అద్దం పడుతున్నాయి.

**I. పై పేరాను చదివి,సరియైన సమాధానంను క్లిక్ చేసి గుర్తించండి.**

**1.మన రాష్ట్ర రాజధాని ఏమిటి?**

హైదరాబాదు    ఖైరతాబాదు    వరంగల్

**2.మన రాష్ట్రంలో భారీ వినాయకున్ని ఎక్కడ ఉంచుతారు?**

హైదరాబాదు    ఖైరతాబాదు    వరంగల్

**3.ముస్లిం సోదరులు జరుపుకునే ముఖ్య పండుగ ఏది?**

క్రిస్మస్    గుడ్ ఫ్రైడే    రంజాన్

**4.మనం జరుపుకునే పండుగలు........కు అద్దం పడుతున్నాయి.**

జాతీయ సమైక్యత    జాతీయ అనైక్యత    జాతీయ వాదం

**5.మన యొక్క ఆచార వ్యవహారాలు,జీవన విధానాన్ని ......అంటారు.**

సంబరం    సంస్కృతి    సంపద

Designed by MAHESH MACHARLA.SGT.MPPS KOTHAPET(O/C).JAGTIAL.

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.